అనుదినం జనపదం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం 01 జనవరి 2023

లింగంపేట్ వాసికి డాక్టరేట్ పట్టా



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ పట్టణానికి చెందిన ఎస్ ఎం వెంకటకృష్ణ ప్రసాద్ డాక్టరేట్ పట్టా పొందారు. ప్రముఖ జాతీయ పోషకార సంస్థ హైదరాబాదులో బయో కెమికల్ అండ్ మలిక్యులర్ స్టడీస్ అన్ రోల్ ఆఫ్ డైట్ ఇన్ ద ఇండక్షన్ ఆఫ్ ఒబెసిటీ, రేట్ అస్ ఏ మోడల్ సిస్టం అను విషయం నందు పరిశోధన చేసి రాసిన సిద్ధాంత గ్రంథాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించినందుకు జీవ రసాయన శాస్త్ర విభాగంలో కృష్ణ ప్రసాద్‌కు ఎన్ఐఎన్ సైంటిస్ట్ ఈ డాక్టర్ దేవేందర్, ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్ ఈ డాక్టర్ అనంతన్ డాక్టరేట్ పట్టా అందజేశారు. లింగంపేట్ పట్టణానికి చెందిన సామల నాగయ్య స్వరూప దంపతుల చిన్న కుమారుడు కృష్ణ ప్రసాద్‌కు డాక్టరేట్ పట్టా రావడం పట్ల గ్రామస్తులు, కుటుంబీకులు అభినందించారు.

అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం


చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ-రామారెడ్డి

అంగన్వాడి ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి అన్నారు. మండలంలోని రంగంపేటలో అంగన్వాడి కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారమైన గుడ్లు, బాలామృతం, మురుకులు, పాలు, ఆహారాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్యామ గౌడ్, అంగన్వాడి టీచర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2023కు స్వాగతం..

- అర్ధరాత్రి వరకు వేడుకలు
- 2022కు వీడ్కోలు



నవతెలంగాణ-నిజామాబాద్

2022 సంవత్సరం మిగిల్చిన అనుభూతులు, స్మృతులను తలుచుకుంటూ నూతన ఏడాది 2023 తమ జీవితాల్లో మరింత వెలుగు, ఆనందం, విజయాలు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లు కట్ చేస్తూ కొత్త ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం చెప్పారు. కరోనా మిగిల్చిన విషాదాలను దిగమింగుతూ 2022 సంవత్సరానికి యేడాది క్రితం ఇదే విధంగా స్వాగతం పలికారు. ఈ యేడాది కరోనా అంతరించి మళ్లీ ప్రజానీకం సాధారణ స్థితికి చేరిన పరిస్థితి నెలకొంది. మళ్లీ వ్యాపారవర్గాలు కొంత ఊపిరి పీల్చుకున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం కొంత నెమ్మదించినా.. నిర్మాణ రంగం వేగంగా పుంజుకోంది. ఇక నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పడ్డాయి. కేక్‌లు, బిర్యానీ పాయింట్లు వెలిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు సైతం ప్రకటించారు.

రూ. 11 కోట్ల మద్యం విక్రయాలు

- న్యూయర్ దమాకా సేల్

నవతెలంగాణ-మాక్లూర్


మద్యం కాటన్లు తరలిస్తున్న కూలీలు

న్యూయర్ వేడుకలను పురస్కరించుకొని మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. ఒక్కరోజులోనే ఏకంగా రూ.11 కోట్ల మద్యం ఐఎంఎఫ్ఎల్ డిపో నుంచి తరలివెళ్లింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 151 వైన్స్‌లు, 29 బార్లు ఉన్నాయి. కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించుకున్న వేడుకల్లో మద్యం వినియోగం పెరిగింది. మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులో గల తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐ ఎం ఎఫ్ ఎల్) డిపో నుంచి 11,422 లిక్కర్, 5100 బీర్ కాటన్లు తరలించారు. అయితే గతేడాదితో పోలిస్తే సుమారు 5 లక్షల మేర మద్యం తక్కువగా అమ్ముడుపోయింది.

సర్పంచుల కుతకుత

- ఖాతాల్లోని డబ్బు మాయం
- బహిరంగంగానే నిరసన
- అధికార పార్టీలో ధిక్కారాలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వీక్లీ రౌండప్


సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

రాష్ట్ర సర్కారుపై సర్పంచులు కుతకుతలాడుతున్నారు. పంచాయతీ నిధులను దారి మళ్లించడం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బోధన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకంగా వాకౌట్ చేసి వెళ్లిపోయిన పరిస్థితి ఉంది. దీన్ని బట్టి సర్పంచులు ఎంతటి ఆగ్రహావేశాలతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఏకంగా టీఆర్ఎస్ నాయకత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారు. కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్టు.. సర్పంచుల ఆగ్రహం వెనుక నిధుల మళ్లింపుతో పాటు పలు అంశాలున్నాయి. రాష్ట్ర సర్కారు పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని చెప్పి చివరకు అప్పుల వైపు నడుపుతోందన్న ఆవేదన సర్పంచుల నుంచి వ్యక్తమవుతోంది.

నిజామాబాద్ జిల్లాలో 530, కామారెడ్డిలో 520 గ్రామపంచాయతీలున్నాయి. రాష్ట్ర సర్కారు చిన్న చిన్న తండాలను సైతం పంచాయతీలకు అభివృద్ధి చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. రాష్ట్ర సర్కారు పంచాయతీల అభివృద్ధి పేరిట 'పల్లె ప్రగతి'కి శ్రీకారం చుట్టింది. అంతకముందు ప్రతి పంచాయతీ విధిగా ట్రాక్టర్, ట్రాలీ కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చింది. అలాగే మొక్కల పెంపకం టార్గెట్‌గా నిర్ధారించింది. మొక్కలు సరిగా పెంచని గ్రామాల్లో కార్యదర్శులకు, సంబంధిత సిబ్బందికి మెమోలూ జారీ చేశారు. ఇదంతా ఓ వైపు జరుగుతుండగా.. మరోవైపు నిధుల విడుదల నిలిపేసింది. గత ఎనిమిది నెలలుగా కేంద్రం నిధులు విడుదల కాక, నాలుగు నెలలుగా రాష్ట్ర నిధులు విడుదల కాక పంచాయతీలు తీవ్రమైన అప్పుల్లో కూరుకుపోయాయి. ఇది చాలదన్నట్టు.. పంచాయతీల్లో నిధులు ఉన్నా.. నెలల తరబడి ట్రెజరీల్లో బిల్లులను నిలుపుదల చేశారు. పంచాయతీల్లో చాలా పనులు సంబంధిత సర్పంచుల కటుంబ సభ్యులు, బంధువులు కాంట్రాక్టర్లుగా పని చేశారు. ఇక పంచాయతీలకు నిధులు విడుదల కాక కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దీంతో చాలా మంది సర్పంచులు అప్పులు చేసి వేతనాలు చెల్లిస్తున్నారు. పల్లెల్లో ఏదైనా చిన్న పని చేయాలని ప్రజలు కోరుతున్నా.. సమాధానం చెప్పలేక మొఖం చాటేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ అంశం సర్పంచులను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. ఈ క్లిష్ట సమయంలో కేంద్రం నుంచి నిధులు వస్తే.. రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి మళ్లించింది.

మూడు కోట్లు విడుదల.. రెండు కోట్లు మళ్లింపు...

కేంద్ర సర్కారు నుంచి 15వ ఆర్థిక సంఘం నుంచి ఇటీవల మూడు కోట్లు విడుదల అయ్యాయి. అయితే ఇందులో నుంచి సుమారు 2 కోట్లా 40 లక్షల వరకు కరెంటు బిల్లులకు, ఈఎంఐ అడ్వాన్స్ చెల్లింపులకు, ఇతర ఖర్చుల కింద పంచాయతీ కార్యాలయం జమ చేసింది. దీనిపై సర్పంచుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అసలే అప్పులు చేసి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో తమకు తెలీకుండా మళ్లించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వంట సామగ్రి వితరణ


వంటసామగ్రి అందజేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ మద్దూరి నర్సింలు, డివిజన్ కమిటీ సభ్యులు వెంకటేశం పునరావాస కేంద్రానికి వంట సామాగ్రి, గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేశారు. అనంతరం ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో దివ్యాంగుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి మధ్యాహ్న భోజన ఏర్పాటుకు సహకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తునికి వేణు, సొసైటీ చైర్మన్ భూమయ్య, సీసీలు వెంకట రాజా గౌడ్, శ్రీనివాస్, జయశ్రీ, కృష్ణ, మాధురి, దివ్యాంగుల మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, కార్యదర్శి రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన


ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

లొంగన్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని స్థానిక సర్పంచ్ నాగలగిద్దే ఉషారాణి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతు గ్రామాభివృద్ధిలో ప్రముఖంగా ఎమ్మెలే హన్మంత్ షిండే ప్రాముఖ్యత ఇవ్వడంతో గ్రామస్తుల కోరికి మేరకు ఉదార స్వభావంతో ఎస్సీలకు కమ్యూనిటి హాల్ నిర్మించుకుంటామని ఎమ్మెలే దృష్టికి తీసుకెళ్లి తెలపడంతో వెంటనే నిర్మాణం కోరకు సిడిపీ నిధుల నుండి రూ పది లక్షలు మంజూరు చేసి ఇచ్చినట్టు తెలిపారు. వెనువెంటనే పనులను ప్రారంబించాలని పీఆర్ ఏఈ శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు. పనులను ప్రారంభించి వేగవంతంగా పనులు నాణ్యతగా చేయాలని, ప్రస్తుతం పనులు కొన సాగుతున్నాయని గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సదుపటేల్ తెలిపారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ-లింగంపేట్

పౌరహక్కులకు భంగం కలిగించినట్లయితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని లింగంపేట్ ఎమ్మార్వో మారుతి అన్నారు. శనివారం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల లక్ష్మణ్ అధ్యక్షతనలో పౌర హక్కుల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి పౌరునికి ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. హక్కులు అందరికి సమానమే అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన సూచించారు. కులాలపై వివక్షత చూపరాదన్నారు. పౌర హక్కులకు భంగం కల్పించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహబూబ్ అలీ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలయ్య, ఏఎస్ఐ శంకర్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలి

- హాస్టల్ విద్యార్థుల సమస్యలు విస్మరించడం సరికాదు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్



మాట్లాడుతున్న రవి

సంక్షేమ హాస్టల్ విద్యార్థులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్‌లో సమస్యలు తీష్ట వేశాయని సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడం వల్ల అద్దె భవనంలో ఉంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఒక్కో హాస్టల్లో 150, 200 మంది ఉండటం వల్ల అద్దె భవనాల్లో వసతి సరిపోడం లేదని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లాలో కాలేజీ హాస్టల్ విద్యార్థులకు మెనూని కుదించడం సరైంది కాదని వెంటనే పాత మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగు ణంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ అజయ్ ఉపాధ్యక్షులు సతీష్ అల్తాఫ్ నాయకులు అవినాష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సహించలేకనే ప్రతిపక్షాల ఆరోపణలు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

గత నాలుగు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్ తెలిపారు. చేపడుతున్న అభివృద్ధి పని ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నట్టు చెప్పారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల్లో మున్సిపల్‌కు సంబంధం లేకుండా 64 కోట్ల 86 లక్షల పనులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. వీటిలో అధికంగా రోడ్లు మరియు హెల్త్ డిపార్ట్మెంట్‌కు ఉపయోగించినట్లు తెలిపారు.గత సంవత్సరం కంటే వచ్చే సంవత్సర కాలంలో అందరి తోడ్పాటు తో ఇంకా అభివృద్ధి చేస్తామని అన్నారు. అతి త్వరలో నే ఎల్లారెడ్డి బస్‌స్టాండ్ నిర్మాణం చేపడుతామని అన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మా ప్రజా ప్రతినిధులు ఎంతో గాని శ్రమిస్తున్నారని అన్నారు. ప్రతి పక్షాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అని మొన్న మునుగోడు లో దెబ్బతిన్న ఇంకా బుద్ధి రావటం లేదని ప్రజలు అన్ని గమనిస్తు న్నారని వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షలకు డిపాజిట్ కూడా రాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలెంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, వేల్పుట్ల సొసైటీ చైర్మన్ సాయిలు, మరియు కార్యకర్తలు గంట సాయిలు, జాతీయ బిసి సంక్షేమా సంఘ ఉపాద్యాక్షుడు చింతల శంకర్ , బిట్ల సురేందర్ జక్కుల శివ పాల్గొన్నారు.

పీఎఫ్ఎంఎస్ ద్వారానే చెల్లింపులు

- పూర్తి వివరాలు వెల్లడించాలి..
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి సూచన



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో పెండింగ్ ఉన్న చెక్కులను, ట్రెజరీలో పెండింగ్లో ఉన్న చెక్కులను ఇటీవల పిఎఫ్ఎం ఎస్ ద్వారా చెల్లింపులు పూర్తి చేసినట్లయితే వాటి వివరాలు సమర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎ.దయాకర్ రావు అన్నారు. శనివారం ఆయన వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ట్రెజరీ చెక్కులను పిఎఫ్ ఎంఎస్‌లో ఇకనుంచి జనరేట్ చేయ వద్దని సూచించారు. ఎస్ఎఫ్సి నిధులు త్వరలో విడుదలవుతాయని తెలిపారు. ట్రెజరీ చెక్కులు పెండింగ్లో ఉన్న వాటిని క్లియర్ చేయాలని చెప్పారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ తీర్మానాన్ని అనుసరించి ఏ పేమెంట్ అయిన పిఎఫ్ఎంఎస్ నుంచి జనరేట్ చేయవచ్చునని పేర్కొన్నారు. సర్పంచులకు మండల స్థాయి అధికారులు సంపూర్ణ అవగాహన కల్పించాలని కోరారు. ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా జిల్లాలో 163 గ్రామపంచాయతీ భవనాలు కొత్తగా మంజూరైనట్లు చెప్పారు. ఈ పనులను త్వరలో ప్రారంభించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో శానిటేషన్ క్రమం తప్పకుండా జరగాలన్నారు. రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు ప్రతినిత్యం శుభ్రం చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వైకుంఠధామాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, డి ఆర్ డి ఓ సాయన్న, జెడ్పి సీఈవో సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న మంత్రి

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు

- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి


పనులు ప్రారంభిస్తున్న భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం పథకం ప్రవేశ పెట్టారని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో 8 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు అందజేస్తామన్నారు. స్వరాష్ట్రంలో ప్రతి పేదవాడు రెండు పడకల ఇంటిలో సకల సౌకర్యాలతో దర్జాగా కాలుమీద కాలేసుకుని బతకాలన్న సీఎం కేసీఆర్ మహోన్నత ఆశయం మేరకే తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపిపి పాల్త్యా విఠల్, కంది మల్లేష్, లక్ష్మీనారాయణ గౌడ్, సొసైటీ చైర్మన్ గంగారాం, పలు గ్రామ సర్పంచ్ లు ఎంపిటిసి సభ్యులు, సొసైటీ చైర్మన్లు, మండల పరిధి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ


తపస్ క్యాలెండర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జుక్కల్

తపస్ క్యాలెండర్‌ను మండల స్థాయి ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించినట్టు ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం యంపిపి చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నీలుపటేల్ ముఖ్య అథితిగా పాల్గొని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు జనార్ధన్, కార్యదర్శి హీరాజాదవ్, అధ్యక్షులు జయ్ చంద్, కోశాదికారీ రోషిత్ గౌరవ్ , ఉపాధ్యాయులు సంధీప్, రాకేష్, క్షేమాజ్ కల్లాలీ మాజీ సర్పంచ్ సుంకరి వెంకన్న, సర్పంచ్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ దీపాలు అందజేత


ఎల్‌ఈడీ లైట్‌ను చూపుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని గొట్టిముక్కుల అంచనూరు గ్రామపంచాయతీలకు ఎంపీ బీబీ పాటిల్ నిధుల ద్వారా మంజూరైన ఎల్ఈడి దీపాలను శనివారం అందజేశారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సూచన మేరకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ 40 ఎల్ఈడి దీపాలను మంజూరు చేసి ఇచ్చినట్టు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ధర్పల్లి స్వరూప సంజీవరెడ్డి, బురాని సమత స్వామి గౌడ్, సొసైటీ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మూదం గంగయ్య, బీఆర్ ఎస్ నాయకులు ఆసాని రాజిరెడ్డి, రామస్వామి గౌడ్, నత్తి చంద్రం, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృక్షశాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో శనివారం ఉదయం 6, 7 తరగతుల విద్యార్థులకు వృక్షశాస్త్రంపై పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బయట ప్రదేశాల్లో పెరుగుతున్న వృక్షాలను పరిచయం చేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధించారు. వివిధ రకాల వృక్షాలను చూపుతూ, వాటి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రవిలాస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రవిలాస్, కరస్పాండెంట్ రత్నాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎల్ఎఫ్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా దండు జ్యోతి



నవతెలంగాణ-ఆర్మూర్

అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా దండు జ్యోతి, కో-కన్వీనర్‌లుగా ద్యారంగుల రాజు, బోదాస్ నర్సయ్య, మాజీద్‌ను ఎన్నుకున్నట్టు బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ నిర్మాణంలో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కమిటీలను నిర్మాణం చేస్తున్నట్టు దండి వెంకట్ తెలిపారు. అదేవిధంగా మండల కన్వీనర్‌గా బోదాస్ విజయ్, పట్టణ కన్వీనర్‌గా లావణ్య, కో-కన్వీనర్‌లుగా శివరాత్రి హన్మంతు, బి.శ్రీనివాస్, కో-కన్వీనర్‌గా శ్రీనివాసన్, నందిపేట్ మండల కన్వీనర్ గంగాధర్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు.

పోరాటాలకు దిక్సూచి.. ఎస్ఎఫ్ఐ

- ఘనంగా 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యార్థి పోరాటాలకు దిక్సూచి భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అని నగర అధ్యక్షులు విశాల్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లీలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు సావిత్రి బాయి ఫూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం పట్టణంలో ఆవిర్భవించి అధ్యయనం-పోరాటం నినాదాలతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో గత 53 సంవత్సరాలుగా విద్యార్థులను, ప్రజలను చైతన్యపరుస్తూ భగత్‌సింగ్, సావిత్రిబాయి, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో



జెండాను ఆవిష్కరిస్తున్న నగర కార్యదర్శి మహేష్

సమసమాజన స్థాపనకై కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్య వ్యతిరేక విధానాలపై నిరంతరం మిలిటెంట్ పోరాటాల నిర్వహిస్తూ, ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడని ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. దేశంలో అత్యధిక మెంబర్‌షిప్ కలిగిన సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యపై కేంద్ర ప్రభుత్వం 10శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30శాతం కేటాయించాలని పేర్కొన్న పాలక ప్రభుత్వాలు విద్యను విస్మరించడం దారుణమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి విద్యను కొనుక్కునే పరిస్థితిలోనే ఉండటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కార్పొరేట్ వారికి లాభం చేకూరేలా చేస్తూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు. ఈ నూతన జాతీయ విద్యావిధాన రద్దుకై మేధావులు, విద్యార్థులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ పోరాటాలు కొనసాగిస్తుందని తెలియచేశారు. అలాగే మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరుబాట చేయాలని, అమ్మాయిలను పుట్టనిద్దాం-చదవనిద్దాం-ఎదగనిద్దాం కాపాడుకుందాం మన నినాదాలను ముందుకు తీసుకపోవాలని సూచించారు. అలాగే ఈ దేశానికి ప్రత్యామ్నాయ విద్యా విధానానికి తీసుకొచ్చేంతవరకు పోరాటాలు చేస్తూనే అందరికి విద్య-అందరికి ఉపాధి కల్పనకై కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి గణేష్, నాయకులు శైలజ, శివకుమార్, మారుతి, నిఖిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, వ్యాపారులకు, శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ మూడు సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లాలో తన సేవలను విజయవంతం చేసిన సందర్భంగా యూపీఎస్సీ దుబ్బా నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్స్ గుర్తింపు లభించినందున శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని నిజామాబాద్ జిల్లా వైద్యశాఖ అధికారి సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందిన నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌ను నిజామాబాద్ డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ఏవో గంగాధర్, ఆరోగ్య విస్తరణ అధికారులు గోవర్ధన్, నటరాజన్, పీహెచ్ఎన్ శశికల, హెల్త్ ఎడ్యుకేటర్ భూమన్న, జూనియర్ అసిస్టెంట్ వినోద్, యూపీహెచ్‌సీ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6న ఆర్మూర్‌లో సీఎం కేసీఆర్ పర్యటన



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్‌లో పర్యటించనున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ శనివారం తెలిపారు. పట్టణంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి హయాంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. పట్టణంలో జరుగుతున్న పనులను తోటి కౌన్సిలర్లు, అధికారులతో వెళ్లి పనులను పరిశీలించారు. వైస్ చైర్మన్ మున్ను భాయ్, పెర్కిట్ సొసైటీ చైర్మెన్ పెంట భోజారెడ్డి, కౌన్సిలర్స్ చాలా ప్రసాద్, పాలెపు రాజు, మున్సిపల్ డీఈ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 56వ డివిజన్ అహ్మద్‌పురా కాలనీ ముస్తఫా మజీద్ ముందుగల్లీలో రూ.10లక్షల పట్టణ ప్రగతి నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బబ్లు ఖాన్‌తో కలిసి నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బారి భాయ్, అయూబ్ భాయ్, అహ్మద్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన నంబి శ్రీనివాస్ కుమార్తె మృదుపాని ఇండియన్ ఇంజనీరింగ్ విభాగంలో యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా లెవెల్‌లో 21వ ర్యాంక్ సాధించిన సందర్భంగా శనివారం సన్మానించారు. కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అధ్యక్షులు సాయన్న, కార్యదర్శి మనోహర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యవర్గ సభ్యులు దేవన్న, గంగాధర్, శ్రీనివాస్, అశోక్ రాకేష్, భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృదుపాణి మాట్లాడుతూ.. ఇంతకు ముందు పెద్ద ప్యాకేజీ ఉన్న సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ కోసం ప్రిపేర్ అయి సాధించానని తెలిపారు. కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ.. మృదుపాణి మన కాలనీకి, ఆర్మూర్‌కు మంచి పేరు తెచ్చిందని అభినందించారు.

రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు

నవతెలంగాణ-మోర్తాడ్



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని సహకార సంఘంతో పాటు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద రైతులకు అవసరం మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారిని ఏవో లావణ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘంలో 35 మెట్రిక్ టన్నుల యూరియా 40 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, శెట్పల్లి సహకార సంఘంలో 40 మెట్రిక్ టన్నుల యూరియా, 90 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద 25 మెట్రిక్ టన్నుల యూరియా, 60 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం మండలంలో ఎటువంటి యూరియా కాంప్లెక్స్ ఎరువులు కొరత లేదని, రైతుల అవసరం మేరకే సరైన మోతాదులో యూరియా తోపాటు కాంప్లెక్స్ ఎరువులు వాడాలని సూచించారు.

పీఆర్టీయూ అసోసియేట్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-ఏర్గట్ల

పీఆర్టీయూ ఏర్గట్ల అసోసియేట్ మండల అధ్యక్షునిగా పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కృష్ణప్రసాద్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గౌడ్ పవన్‌కు నియామకపత్రాన్ని అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని, ఈ అవకాశం లభించినందుకు సంతోషంగా ఉందన్నారు.

మోర్తాడ్‌లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలోని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. నిజామాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సునీల్ కుమార్‌రెడ్డిపై పాడిన నూతన పాటను ఆవిష్కరించారు. సుమారు 80 మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు.

దాతలు.. మా బిడ్డను ఆదుకోండి

- బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న బాలుడు
- ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తమ బిడ్డ మ్యాకల మధు(14)ను దాతలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బాలుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన మ్యాకల రాజు, సువర్ణ దంపతుల కుమారుడైన మధు కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా వైద్య పరీక్షలు నిర్వహించి బాలుడు మధు బ్లడ్ క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురైనట్టు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం మధు హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రిలో వైద్యం ఉచితంగానే అందిస్తున్నప్పటికీ ప్రతిరోజు తెల్ల రక్త కణాల కోసం రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఖర్చవుతుంది. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే రాజు, బీడీలు చుట్టే సువర్ణ లకు బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న కుమారుడికి వైద్య చేయించేంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి తమ కుమారుడి వైద్యానికి ఆర్థిక సహాయం చేయాలని రాజు, సువర్ణ దంపతులు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం అందించేందుకు 8247574210 నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే ద్వారా పంపాలని కోరారు.



చికిత్స పొందుతున్న మధు

బాలుడికి రూ.10వేల ఆర్థిక సహాయం



బ్లడ్ క్యాన్సర్‌తో హైదరాబాద్‌లోని ఎంఎన్‌జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన బాలుడు మ్యాకల మధుకు గ్రామానికే చెందిన మున్నూరు కాపు నవ చైతన్య యూత్ సభ్యులు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. యూత్ సభ్యులు అవారి గంగారెడ్డి, చిలుకూరి మారుతి, అవారి మోహన్, చిలుకూరి సురేష్, అవారి శ్రీనివాస్, ఆకుల రమేష్, అవారి అశోక్, చిలుకూరి అజయ్, తక్కూరి రాజేందర్, అవారి నరేష్, అవారి సంతోష్ ఆర్థిక సహాయం అందించారు. శనివారం ఈ మేరకు ఆర్థిక సహాయం మొత్తాన్ని బాలుడు మధు అన్న అక్షయ్‌కు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన మున్నూరు కాపు నవ చైతన్య యూత్ సభ్యులకు మధు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

యూరియాను తగిన మోతాదులో వాడాలి

- వ్యవసాయ సంచాలకులు కంభంపాటి మల్లయ్య

నవతెలంగాణ-భీమ్‌గల్



రైతులు తమ వరి పంటలకు యూరియాను తగిన మోతాదులో వేయాలని వ్యవసాయ సంచాలకులు కంభంపాటి మల్లయ్య తెలిపారు. శనివారం ఆయన నవతెలంగాణతో రబీ పంటపై ముచ్చటించారు. రైతులు పంట దిగుబడికి యూరియాను మూడు దఫాలుగా అవసరం మేరకు వాడడం వలన మొక్క ఏపుగా పెరిగి అధిక దిగుబడి నిస్తుంది. యూరియా ఎక్కువగా వాడడం వలన మొక్క అనుకున్న దానికంటే ఎక్కువ ఎత్తు పెరిగి పొట్ట దశలో వంగిపోతుంది. దీని వలన దిగుబడి తగ్గుతుంది. దొడ్డు, సన్న యూరియాలో 100 కిలోల బ్యాగులో 46 కిలోల నత్రజని ఉంటుంది. కొంత మంది రైతులు మూడు ధపాలకు కావాల్సిన యూరియాను ఒకేసారి కొనుగోలు చేసి ఇంటిలో నిల్వ చేసుకుంటున్నారని ఇలా చేయడం వలన షెడ్యూల్ ప్రకారం అలాట్‌మెంట్ చేసిన యూరియా అందరూ రైతులకు అందక ఇబ్బందులు ఎదురవుతాయి. అలాగే రైతులు యూరియాను నీరు ఎక్కువగా ఉన్నప్పుడు చల్లకూడదు. యూరియా తేలికగా నీటిలో కరుగుతూ ఆవిరి ద్వారా గాలిలో కలిసిపోతుంది. పదును ఉన్నప్పుడు మాత్రమే యూరియాను చల్లి 24 గంటల తర్వాత నీరు పెట్టాలి. ఇలా చేయడం వలన అధిక దిగుబడిని పొందవచ్చునని ఆయన తెలిపారు.

జోనల్ క్రీడల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ చైతన్య యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక రాజారాం స్టేడియం నాగారం నిజామాబాద్‌లో జరిగిన జోనల్ క్రీడోత్సవాలలో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ ముత్తు నంది పాటి శనివారం తెలిపారు. ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్ నుంచి విద్యార్థులు పాల్గొనగా, ఖోఖో సీనియర్ గర్ల్స్ విభాగంలో రెండవ బహుమతి, జూనియర్ గర్ల్స్ విభాగంలో ప్రథమ బహుమతి, ఖోఖో జూనియర్ భాయ్స్ విభాగంలో మొదటి బహుమతిని, సీనియర్ భాయ్స్ వాలీబాల్‌లో మొదటి బహుమతిని పొందారని తెలిపారు. అలాగే కార్రమ్స్, చెస్ విభాగంలో ప్రథమ బహుమతి 100మీటర్ల పరుగు పందెంలో అనేక బహుమతులు గెలిచారు. పాఠశాల నుంచి 99 మంది విద్యార్థులు పాల్గొనగా 77 మంది విద్యార్థులు బహుమతులు పొందారని, బహుమతులు పొందిన విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్‌రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు అభినందించారు. కార్యక్రమంలో డీన్ సంతోష్, సీబ్యాచ్ ఇంచార్జి రాకేష్, పీఈటీలు శ్రీనివాస్, మీనా పాల్గొన్నారు.

క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్

నవతెలంగాణ-నందిపేట్

క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో చేపట్టిన యాసంగి పంటల నమోదును పరిశీలించారు. గ్రామంలో వేసిన పంటల వివరాలు, క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సుమారు 20 సర్వే నెంబర్లు గల పంట పొలాల నమోదును ఆయన పరిశీలించారు. పంటల నమోదుకు ప్రత్యేక యాప్ సర్కారు తెచ్చిందని ప్రతి రైతు పండిస్తున్న పంటలు వానాకాలం, యాసంగిలో సాగవుతున్న అన్ని రకాల పంటలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో సర్వే నంబర్ వారిగా నమోదు చేయాలని ఏఈవో, రైతులకు ఆయన సూచించారు. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో పంటల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం వర్తించాలంటే 2019 సంవత్సరం జనవరి 31లోపు వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిని జ్యోత్స్న భవాని తెలిపారు. రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. రైతు వేదికల ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోస్నా భవానీ, వ్యవసాయ విస్తీర్ణాధికారి గంగాధర్ రైతులు పాల్గొన్నారు.



పంటల నమోదును పరిశీలిస్తున్న అధికారి

జనవరి 3న ఎఫ్ఎల్ఎన్ మేళా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్

జనవరి మూడవ తేదీన మండల స్థాయిలో నిర్వహించే ఎఫ్.ఎల్.ఎన్ మేళాను విజయవంతం చేయాలని బోధన్ మండల విద్యాధికారి నాగనాథ్ అన్నారు. శనివారం బోధన్ మండల విద్యా వనరుల కార్యాలయంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మేళాలో వివిధ రకాల కమిటీలు ఏర్పాటు చేసి వారికి బాధ్యతలు అప్పగించారు. అలాగే ఎఫ్.ఎల్.ఎన్ మేళాలో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో అభ్యసన సామగ్రి ప్రదర్శించి విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ స్థాయిలో బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. సమావేశంలో మండల నోడల్ అధికారి నాగయ్య, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో నాగనాథ్

దేశంలోనే అత్యుత్తమ పాఠశాలల్లో 'లిటిల్ ఫ్లవర్'

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల దేశంలోనే అత్యుత్తమ పాఠశాలగా నిలిచింది. 2022, 23 విద్యా సంవత్సరానికి గాను బ్రైన్ ఫీడ్ ఇండియా మెగా ద్వారా చేపట్టిన సర్వేలో దేశంలోని 500 పాఠశాలల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల నిలిచిందని కరస్పాండెంట్ షఫీ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మాదాపూర్‌లో జనవరి 5న పురస్కారం అందజేయనున్నట్టు ఆహ్వానం అందినట్టు షఫీ తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ



ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-ముప్కాల్

హరితహారం కార్యక్రమంలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల్లో ప్రస్తుతం చనిపోయిన మొక్కలను తొలగిస్తూ వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటించారు. మొక్కలను నాటుతూ వాటి సంరక్షణ కోసం ట్రీ గార్డులను సైతం ఏర్పాటు చేయించారు. మొక్కలకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా నీటిని అందేలా చూడాలని ఎంపీడీవోకు ఈ సందర్భంగా సూచించారు. మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సౌమ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంగీత, ఉప సర్పంచ్ షేక్ వాహబ్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

కోటపాటికి బెదిరింపు కాల్స్

- పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-ఆర్మూర్

నానాటికీ పెరిగిపోతున్న నకిలీ ఏజెంట్ల దోపిడీ శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రశ్నించిన ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడుకి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం ఫోన్ చేసి 'నీ అంతు చూస్తామని' బెదిరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కోటపాటి శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని సబ్ ఏజెంట్ల నకిలీ ఏజెంట్లను కట్టడి చేసి వారి దోపిడీ నుంచి తెలంగాణ యువతను రక్షించాలని కోరారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాధవిరెడ్డి జయంతి వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక మారుతినగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ వికలాంగుల పాఠశాలలో స్వర్గీయ మాధవిరెడ్డి జయంతి వేడుకలను ఆమె తల్లిదండ్రులు బి.వి. రమణారెడ్డి, లక్ష్మీదేవి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి రమణారెడ్డి మాట్లాడుతూ.. తమ కుమార్తె మాధవిరెడ్డి మరణించి 3 సంవత్సరాలు అవుతుందని ఆమె జ్ఞాపకార్థం మాధవిరెడ్డి ఫౌండేషన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆమె జయంతి సందర్భంగా స్నేహ సొసైటీ వికలాంగుల పాఠశాలకు రూ.16వేలు చెక్కుద్వారా, రూ.10 వేల నిత్యావసరాల సరుకులు, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరికి రూ.2వేలు విరాళాన్ని అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థులకు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి యస్.సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వికలాంగ విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
ఆదివారం 01 జనవరి 2023

నూతన డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ


ఇన్‌చార్జి డీజీపీకి మొక్క బహుకరిస్తున్న సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి డీజీపీ అంజనీ కుమార్‌ను శనివారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు శనివారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్‌కు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

డబుల్ బెడ్ రూం పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

నాగల్‌గావ్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను స్థానిక సర్పంచ్ కపిల్ పటేల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వంత జాగా ఉన్నవారు డబుల్ బెడ్ రూం నిర్మించుకుంటే ప్రభుత్వం తరపున మూడు లక్షల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. మంజూరైన వారు నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు.

లిల్లీపుట్ విద్యార్థులకు నేషనల్ లెవెల్‌లో ప్రథమ బహుమతులు



ప్రశంసా పత్రలు చూపుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని యోగేశ్వర కాలనీ లిల్లీపుట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నేషనల్ లెవెల్‌లో నిర్వహించిన లీడ్ ఛాంపియన్ ఛాంపియన్ షిప్‌లో విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్టు కరస్పాండెంట్ రాజుల పల్లి రామకృష్ణ శనివారం తెలిపారు. ఆల్ ఓవర్ ఇండియాలో 2898 స్కూళ్లలో ఈ పోటీని నిర్వహించారని, ఇందులో లిల్లీపుట్ పాఠశాల చెందిన శౌర్య, కవితకు నేషనల్ లెవెల్‌లో ప్రథమ అవార్డులు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎస్ఐ యాదగిరిగౌడ్ సంయుక్తంగా పీఆర్టీయూ జిల్లా, మండల క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి చిలుక శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, శశికాంత్, నాగరాజు రాజేందర్, పోతన్న, ఇలియాస్, మోహన్, అజయ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్ విద్యార్థులకు మేథో సంపత్తి


విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-దోమకొండ

సైన్స్ వేర్ ప్రదర్శన స్కూల్‌లో ప్రదర్శనలు విద్యార్థులకు యువతకు విద్యాపరంగా మంచి ప్రయోజనం కలిగిస్తూ స్ఫూర్తి నిస్తుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని అభ్యు దయ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు విద్యార్థులు యువతలో వైద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాల్లో ప్రవేశం కల్పించేలా ప్రవేశించాక బంగారు భవిష్యత్తు నిస్తుందని, ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ రంగంలో యువతకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు వైద్య సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు ఆసక్తి కలిగింపజేస్తుందన్నారు. విద్యార్థుల 50 అంశాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని తెలిపారు. కార్యక్రమం లో జెడ్పిటిసి తీగల తిర్మాల్ గౌడ్, ఎంపీపీ శారద సర్పంచ్ అంజలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జ్యోతి, సుదర్శన్ రెడ్డి, సత్యం రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేయర్‌తో సమయం, డబ్బు ఆదా


డ్రోన్‌పై అవగాహన

నవతెలంగాణ-లింగంపేట్

డ్రోన్ స్ప్రేయర్‌తో రైతుల సమయం, డబ్బు ఆదా అవుతుందని సర్పంచ్ పీర్ సింగ్ తెలిపారు. మండలంలోని బాణాపూర్ తండాలో శనివారం డ్రోన్ స్ప్రేయర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. రైతుకు అధిక దిగుబడులు సాధించదానికై నూతన పద్ధతులను అవలంభించాలని సూచించారు. విస్తీర్ణ అధికారి సంతోష్ మాట్లాడుతూ రైతులు డ్రోన్‌ను అందరూ రైతులు పిచికారీ చేసుకోవాలని నానో యూరియా వాడు విధానంపై, ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ ఇంచార్జ్ రంజిత, విస్తీర్ణ అధికారి సంతోష్ , రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం పేసిలిటేటర్ స్వామి, రాజు సింగిల్ విండో డైరెక్టర్ హన్మంత్ ,గ్రామ రైతులు వసూరం ,అనిల్ రైతులు పాల్గొన్నారు.

హింస లేని సమసమాజ స్థాపన కై పోరాడుదాం

- ఐద్వా ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

నవతెలంగాణ-నిజామాబాద్


కాగడాలతో ప్రదర్శనగా వెళ్తున్న ఐద్వా నాయకులు


మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత

మహిళలకు రక్షణ కల్పించాలని, హింస లేని సమసమాజ స్థాపనకు పోరాడుదామని ఐద్వా నాయకులు పిలుపునిచ్చారు. ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ నుండి భగత్ సింగ్ చౌరస్తా వరకు ఐద్వా ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ శనివారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బని లత మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ అదేవిధంగా మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం ఈ మధ్యకాలంలో మహిళల పైన అత్యాచారాలు, భ్రూణ హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని వాటికి వ్యతిరేకంగా మహిళలంతా పోరాటాలు చేయాలని అన్నారు. స్వేచ్ఛగా మహిళలు అర్ధరాత్రి తిరిగినప్పుడే మహిళలకు స్వాతంత్రం వస్తుందని గాంధీ నినాదాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లోని నిజామాబాద్ జిల్లాలో మహిళలపై ఎక్కువ దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం షీ టీం లను అధికంగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయువుపట్టుగా నిలవాలని అదేవిధంగా అనేకంగా మహిళలకు సంక్షేమ పథకాలను అందించాలని అన్నారు. ఈనెల 6 ,7 8,9 తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం నగరంలో జరగబోయే అఖిలభారత మహాసభలను యావత్ ప్రజానీకం జయప్రదం చేయాలని అన్నారు. మహిళల సంక్షేమమే దేశ రక్షణకు మూలమని కాబట్టి చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లను ఈ సంవత్సరంలో తీసుకువచ్చి మహిళలకు నూతన సంవత్సర కానుకగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సుజాత ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, ఐద్వా సహాయ కార్యదర్శి అనిత, నగర అధ్యక్షురాలు లావణ్య, నాయకురాలు రజియా, జిజియా, శ్రీదేవి, లక్ష్మీ,, వర్ష, గోపమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకురాలు శైలజ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

ఓడ్ సంఘం రాష్ట్ర నాయకులకు సన్మానం


ఓడ్ సంఘం రాష్ట్ర నాయకులను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్

నవతెలంగాణ-నవీపేట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా బీసీ-ఏ జాబితాలో గుర్తింపు పొందిన ఓడ్ కుల రాష్ట్ర నాయకులను ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి శనివారం సన్మానించారు. ఓడ్ కుల సంఘం ఆధ్వర్యంలో డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్‌ను గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ బోజారెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పవర్ కైలాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, గౌరవ అధ్యక్షులు రామ్ కిషన్ మహారాజ్, ఉపాధ్యక్షులు సాలుంకే శంకర్, మహితే సంజీవ్, జిల్లా అధ్యక్షులు చవాన్ ప్రకాష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన ఓడు కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని అన్నారు. కుల సంఘం భవన నిర్మాణాన్ని సైతం అదిలాబాదులో త్వరలోనే చేపట్టనున్నట్టు హామీ ఇచ్చారు. పిల్లలను విద్యా అవకాశాల విషయంలో సైతం సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మారుతి, అజయ్, భీమ్రావు, జాదో మారుతి తదితరులు పాల్గొన్నారు.

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఓడ్ సంఘం పరామర్శ

ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సోదరుడు రాథోడ్ బిక్కు నాయక్ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో ఓడ్ కుల సంఘం రాష్ట్ర నాయకులు శనివారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు ఓడ్ కులస్తులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పవర్ కైలాష్, గౌరవ అధ్యక్షులు రామ్ కిషన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, ఉపాధ్యక్షులు సాలుంకే శంకర్, మోహితే సంజీవ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చవాన్ ప్రకాష్, మారుతి, భీమ్రావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవతంగా పూర్తిచేయాలి

మండల ప్రత్యేకాధికారి భాగ్య లక్ష్మి

నవతెలంగాణ-దోమకొండ


పనులు పరిశీలించి మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి

ప్రభుత్వం గ్రామాల్లో నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపిక అయిన ప్రభుత్వ పాఠశాలల్లో పనులను జనవరి 4లోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి గుత్తేదారులకు, అధికారులకు సూచించారు. దోమకొండ మండలంలోని చింతమాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దోమకొండ పలుగడ్డ ప్రాథమిక పాఠశాలలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి శారద నాగరాజు మాట్లాడుతూ మన ఊరు మనబడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మంజూరీ అయిన పనులన్నింటినీ గుత్తేదారులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల గౌడ్, సర్పంచ్‌లు నల్లపు అంజలి, నర్సవ్వ, ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఎంఈఓ ఎల్లయ్య, ఎంపివో తిరుపతి, ఏఈ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటిన ఆటో డ్రైవర్

నవతెలంగాణ-మోర్తాడ్


సెల్‌ఫోన్ అందజేస్తున్న ఆటో డ్రైవర్

మండలం వడ్యాట్ గ్రామానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ గుండేటి గంగాధర్ తనకు దొరికిన సెల్ ఫోను ను అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. బషీరాబాద్ శుక్రవారం దేవి అమ్మవారి వద్దకు వెళ్లిన మోర్తాడ్ గ్రామానికి చెందిన రాజన్న ఆటోలో వస్తుండగా సెల్ఫోన్ మర్చిపోయాడు. సాయంత్రం ఆటో వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లగా ఆటోలో సెల్ఫోన్ కనిపించడంతో ఎవరో ప్రయాణికుడు సెల్ఫోన్ మర్చిపోయినట్లు గుర్తించాడు. దొరికిన సెల్ ఫోను ప్రయాణికున్ని గుర్తించి శనివారం ఉదయం అందజేశాడు. దొరికిన సెల్ ఫోను అందించి ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు.. సుమారు 20 వేల రూపాయల గల సెల్ఫోన్ ఇవ్వడంతో ప్రయాణికుడు తనకు అభినందనలు తెలిపారు. 2004 నుండి ఇప్పటివరకు తన ఆటోలో దొరికిన వస్తువులను చాలాసార్లు ప్రయాణికులకు తిరిగి ఇచ్చినట్టు ఆటో డ్రైవర్ తెలిపారు.

శ్రీ చైతన్య క్రీడోత్సవాల ముగింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో వార్షిక జోనల్ క్రీడోత్సవాలు రాజారాం స్టేడియంలో నిర్వహించడం జరిగింది శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రీజినల్ ఇన్చార్జ్ రాజు శనివారం తెలిపారు. ఈ క్రీడోత్సవల్లో గెలుపొందిన శ్రీ చైతన్య వినాయక్ నగర్ బ్రాంచ్ విద్యార్థులకు ఆర్.ఐ కే .రాజు, ప్రిన్సిపాల్ ఎలీషా అభినందించారు. అలానే గెలుపొందిన విద్యార్థులకు శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ రావు , డైరెక్టర్ శ్రీ విద్య,డిజియం లక్ష్మన్ రావు , నిజామాబాద్ ఆర్.ఐ కే రాజు , అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏవో మేదరి శేఖర్, డిన్ సందిప్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్ ప్రవర్తన లేకుంటే చర్యలు

నవతెలంగాణ-భిక్కనూర్


మాట్లాడుతున్న డీఎస్పీ

సత్ ప్రవర్తన లేకుంటే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి సోమ నాథం హెచ్చరిం చారు. శనివారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాల యంలో సర్కిల్ పరిధిలో గల బిక్నూర్, దోమకొండ, బిబిపేట్, రాజంపేట మండలాలలోని పాత నేరస్తులను కౌన్సిలింగ్ నిర్వహించారు. పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్రవర్తన కలిగిన వారి కేసులు కొట్టివేస్తున్నట్టు తెలిపారు. పద్ధతి మార్చుకోకుండా నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బిక్నూర్ ఎస్సై ఆనంద్ గౌడ్, దోమకొండ ఎస్సై సుధాకర్, రాజంపేట ఎస్సై రాజు, బిబిపేట ఎస్సై సాయి, కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంట్లో గొడవపడి నిజామాబాద్ నుండి ఆర్మూర్ వెళ్తూ మార్గమధ్యలో రామచంద్ర పల్లి జాతీయ రహదారిపై చంద్రశేఖర్ 45 సంవత్సరాలు అనే వ్యక్తి శనివారం ఉదయం స్కూటీ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు.. అటుగా వెళుతున్న వాహనదారులు గమనించి 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. పట్టణ అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన చంద్రశేఖర్ వద్ద 13వేల నగదు, ఒక మొబైల్ ఉండగా వాటిని అతని భార్యకు అందించారు. 108 సిబ్బంది గణేష్ ,అరుణ్ లు నిజాయితీతో అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

2023 నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్‌ను తహసీల్దార్ టీవీ రోజా, ఎంపీడీవో రాములు నాయక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారుల చేతుల మీదుగా శనివారం ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ, ఏపీఓ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకుడు

నవతెలంగాణ-ఎడపల్లి



ఎడపల్లి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్.. తన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని స్థానిక బిసి, ఎస్‌సి, ఎస్‌టి వసతి గృహంలోని విద్యార్థులకు మత్తమాల వైద్యసిబ్బందితో శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో భాగంగా సుమారు 100 విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను సరఫరా చేశారు. విద్యార్థులకు వ్యక్తి గత శుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాధురి, ఆశ వర్కర్ లు, వసతి గృహ సంక్షేమ అధికారులు నరేష్, కృష్ణ, పాపయ్య పాల్గొన్నారు.

ప్రాణపాయ స్థితి నుంచి కాపాడాలి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తుకారం రాథోడ్


మాట్లాడుతున్న తుకారం రాథోడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రాణప్రయ స్థితి నుంచి ప్రథమ చికిత్స అందజేసి కాపాడే విధంగా ప్రతి అశా కార్యకర్త చుడాలని నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ తూకారం రాథోడ్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని సిహెచ్ సి ఆసుపత్రిలో రెండో బ్యాచ్ అశాలకు శిక్షణా తరగతులకు డిప్యూటీ డిఎంహెచ్‌ఓ తూకరం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక సేవలు, నోటి ఆహారము, చెవి, ముక్కు, గొంతు ఆరోగ్యం లను పరిశీలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ప్రమాదాలు జరిగిన వారికి ప్రథమ చికిత్సను అందించి ప్రాణాపాయి స్థితి నుంచి వారిని కాపాడి అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు.కార్రక్రమంలో వైద్య సిబ్బంది,అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రమేష్ (45) గతంలో మోటార్ సైకిల పై నుండి పడి నడుముకు, చేతికి దెబ్బలు తగలడంతో ఇంటికే పరిమితం అయ్యాడు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో, మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ అనిల్ తెలిపారు

దంపతులు అదృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని గుర్జకుంట గ్రామంలో దంపతులు అదృష్టమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి, బాలమణి ఈనెల 29వ తేదీ గురువారం నాడు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.



అదృశ్యమైన మహేందర్‌రెడ్డి, బాలమణి (ఫైల్)

నూతనోత్సాహం

- 2023 సంవత్సరానికి స్వాగతం
- పలు పాఠశాలల్లో వేడుకలు

నవతెలంగాణ-ముప్కాల్/సిరికొండ/మెండోరా

మండలంలోని న్యూ హరిజోన్స్ పాఠశాల విద్యార్థులు శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రవిలాస్, కరస్పాండెంట్ రత్నాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సిరికొండ : గత సంవత్సరపు జ్ఞాపకాలు, స్థితిగతులను సమీకరించుకుని, సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని, వినూత్న ఆలోచనలతో, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు. శనివారం పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, నూతన సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ.. 2023 ఆంగ్ల అక్షర మాల రూపంలో కూర్చుని స్వాగతం పలికారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మెండోరా : కేక్ కట్ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

బుస్సాపూర్ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు..

మెండోరా : మండలంలోని బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో చక్కగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం నూతన సంవత్సర కేకులను కట్ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ లావణ్య ఉపాధ్యాయులు శారదా దేవి, విజయలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ : 2023 ఆంగ్ల అక్షర మాల రూపంలో విద్యార్థులు



ముప్కాల్ : న్యూయర్ ప్లకార్డులతో న్యూహరిజోన్స్ విద్యార్థులు..

ఇంటి అప్పు తీర్చలేక వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-భిక్కనూర్



ఇంటి అప్పు తీర్చలేక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పోచయ్య (62) 3 సంవత్సరాల క్రితం గ్రామంలో కొత్త ఇంటిని నిర్మించుకున్నారు. ఇంటి అప్పు తీర్చలేక, మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు. విషయాన్ని గమనించిన కుటుంబీకులు పోచయ్యను చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలపడంతో సిద్దిపేట పట్టణంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.

కొత్త సంవత్సరం పేరుతో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు

- ఏసీపీ కిరణ్ కుమార్

నవతెలంగాణ-బోధన్



కొత్త సంవత్సరం పేరిట ఎవరైనా సరే రోడ్లపై న్యూసెన్స్ చేసినా, డీజే సౌండ్ సిస్టంను ఉపయోగించినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ శనివారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు అర్ధరాత్రి వేళ కొత్త సంవత్సరం పేరుతో రోడ్లపై వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. బోధన్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా పోలీసులచే ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నామని, కావున మద్యం సేవించి రోడ్లపై తిరగవద్దని సూచించారు. అనంతరం ఆయన బోధన్ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆంగ్ల నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 2023 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో జిల్లా ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను మరింత వడివడిగా ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషిని కొనసాగిద్దామని, భవిష్యత్‌లో ఇదే ఒరవడిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. 2022లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2023 నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో ఎలాంటి సవాళ్లనైనా ధీటుగా ఎదుర్కొని విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పూల బొకేలకు బదులు నోటుబుక్కులు, దుప్పట్లు తీసుకురావాలి..

కంఠేశ్వర్ : ఆంగ్లనామాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చేవారు పూల బొకేలకు బదులు నోట్ బుక్కులు, దుప్పట్లు వంటి వాటిని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. శుభాకాంక్షల రూపకంగా సమకూరిన నోట్ బుక్కులు, దుప్పట్లను పేద విద్యార్థులకు అందజేయనున్నట్టు తెలిపారు. కావున పూల బొకేలు అందించదల్చినవారు వాటి స్థానంలో నోట్‌బుక్స్, బ్లాంకెట్స్ అందిస్తే విద్యార్థులకు అవి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని అన్నారు. కాగా, నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పాలనాధికారి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)లో ఆదివారం ఉదయం పది గంటల నుంచి అందుబాటులో ఉంటారని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన చిటికెల చిన్నారెడ్డి అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ మహేష్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్నారెడ్డి అప్పుల బాధతో శుక్రవారం మధ్యాహ్నం తన పశువుల పాకలో పురుగుల మందు తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు గమనించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అదే రోజు రాత్రి 8 గంటలకు మరణించాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు నగేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



చిన్నారెడ్డి మృతదేహం

పీడీ యాక్ట్ నమోదు చేయకుంటే ఉద్యమమే

నవతెలంగాణ-విలేకరుల బృందం కంఠేశ్వర్

అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రెంజర్ల రాజేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయకుంటే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ తెలియజేశారు. శనివారం బీజేపీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. అలాగే అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేంజర్ల రాజేష్‌పై కేసు నమోదు చేయాలని ఏర్గట్ల మండల హిందూ వాహిని తరపున ఏర్గట్లలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై అయ్యప్ప మాలధారణ స్వాములు ధర్నా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బైరి నరేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన పర్స భార్గవ్ ఇంటిని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు ముట్టడించారు. బైరి నరేష్‌కు అనుకూలంగా ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసినందుకు నిరసనగా భార్గవ్ ఇంటిని అయ్యప్ప స్వాములు ముట్టడించారు. తన తప్పు తెలుసుకొని క్షమాపణలు చెప్పడంతోపాటు, తన క్షమాపణలు తెలియజేస్తూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. దీంతో శాంతించిన అయ్యప్ప మాలధారణ స్వాములు అక్కడి నుంచి వెనుతిరిగారు.

ఐఐటీ విద్యార్థులకు క్యాష్ ఇన్సెంటివ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2020-2021లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఆర్.శిరీష ఐఐటీ మద్రాస్‌లో ఇంజనీరింగ్ డిజైన్, బి.గంగోత్రి ఐఐటీ భువనేశ్వర్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో సీట్లు సాధించారు. దీంతో ఆ విద్యార్థులకు సొసైటీ నుంచి వచ్చిన నగదు ప్రోత్సాహం రూ.50వేల చెక్కును విద్యార్థులకు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.సంగీత, అధ్యాపక బృందం, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 201 of 2022

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch ...Disputant
And
Singani Srinivas & Others ...Opponents

TO,
6. Berigi Narender, S/o. Narayana, Age:31yrs, R/o.H.No:1-17/2, Vill:Gidda, Mdl:Sadashivanagar,Dist:Kamareddy-503144. ....Opponent No. 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 208 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-III Branch. ...Disputant
And
Sepur Naresh Goud & Others ...Opponents

TO,
1. Sepur Naresh Goud, S/o. Narsa Goud, Age: 42yrs., Occ: Business, R/o. H No: 3-93, Vill:Thirmanpally, Mdl: Indalwai, Dist: Nizamabad-503164.
3 . Gojuru Chinna Reddy, S/o. Rajanna, Age: 42yrs, Occ: Agriculture, R/o. H. No: 1-68/Q, Vill:Pochampalle, Mdl: Velpoor, Dist: Nizamabad-503311.
...Opponent No. 1 & 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 202 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Lakavath Lakya & Others ...Opponents

TO,
1. Lakavath Lakya, S/o. Ganya, Age: 41 yrs, Occ: S.G.T at M.P.U.P.S, Sc Wada, Banswada,R/o.H.No: 3-71, Vill: Annaram Kalan Thanda, Mdl: Pitlam, Dist: Kamareddy. ...Opponent No. 1

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 209 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-III Branch. ...Disputant
And
Gade Archana & Others ...Opponents

TO,
1. Gade Archana, W/o. Baswanth Rao, Age: 39yrs., Occ: Business, R/o. H No: 6-25-322,Sai Brundavan Colony, Dubba, Nizamabad-503002.
2. Gade Baswanth Rao, S/o. Mallikarjun, Age: 36yrs., Occ: Business, R/o. H. No: 6-25-322,Sai Brundavan Colony, Dubba, Nizamabad-503002.
5. Ganganolla Ravinder, S/o. Sayyaram, Age: 44yrs., Occ: Business, R/o. H. No: 1-70/A,Vill: Kamtam, Mdl: Nandipet, Dist: Nizamabad-503246.
...Opponent No. 1, 2 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB No. 203 of 2022

BETWEEN:
KAPIL CHITS (KAKATIYA) PVT. LTD., BODHAN BRANCh. ...Disputant
And
Sandeep Bussa & Others ...Opponents

TO,
2. Vadithya Rana Prathap, S/o. Dasharath, Age: 32yrs, Occ: Jr. Asst, O/o. District Proh, & Excise Officer, at Nizamabad , R/o. H. No; 6-2-149, Subhash Nagar, Nizamabad-503002.
5. Yealky Saya Redy, S/o. Ramulu, Age: 50yrs., Occ: School Asst, O/o. Z.P.H.S Vill: Shanthapur, Mdl:Bichkunda,Dist: Kamareddy, R/o. H. No: 7-24, Vill: Kurnapally, Mdl: Yedpally, Dist: Nizamabad- 503202.
...Opponent No. 2 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 210 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-III Branch. ...Disputant
And
Bhumani Jamuna & Others ...Opponents

TO,
1. Bhumani Jamuna, W/o. Muthyam, Age: 38yrs., Occ: Business, R/o. H No: 3-55, Vill: Arugul,Mdl: Jakranpally, Dist: Nizamabad-50364.
2. Bhumani Satyanarayana, S/o. Chinnaiah, Age: 51yrs., Occ: Line Inspector, O/o. T.S.N.P.D.C.Lat Armoor , R/o. H. No: 1-1-50/4, Shasthri Nagar, Mdl: Armoor, Dist: Nizamabad-50364.
3. Gaini Ravi Kumar, S/o. Rajaram, Age: 37yrs, Occ: S.G.T O/o. Mandal Educational Officer,at Kammarpally, R/o. H. No: 2-87, Vill; Kotha Armoor, Mdl: Armoor, Dist: Nizamabad-50364.
5. Bhoomani Muthyam, S/o. Chinnaiah, Age: 45yrs., R/o. H. No: 3-55, Vill: Argul, Mdl:Jakranpally, Dist: Nizamabad-50364.
...Opponent No. 1, 2, 3 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 200 of 2022

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant
And
Abdul Kayyum Mohammad & Others ...Opponents

TO,
1. Mohammad Abdul Kayyum, S/o. Mothi, Age: 34yrs, Occ: Contract, R/o. H. No: 1-5-3, Reddy wada,Post & Mdl: Gambhiraopet, Dist: Rajanna Sircilla-505304.
2. Mohammad Osman, S/o. Isaq, Age: 32yrs., Occ: S.G.T O/o. M.P.P.S Dosalaguderry, Vill: & Mdl:Gambhiraopet, Dist: Rajanna Sircilla, R/o. H. No: 4-3-45, Osmanpura, Mdl: Gambhiraopet, Dist: Rajanna Sircilla-505304.
3. Gudikadi Komuraiah, S/o. Rajaiah, Age: 54yrs, Occ: S.G.T O/o. M.P.P.S Vill: & Mdl: Gambhiraopet, Dist: Karimnagar, R/o. H. No: 3-5-21, Seetha Ram Bazar, Mdl: Gambhiraopet, Dist: Rajanna Sircilla- 505304.
4. Mirlkar Durgaji, S/o. Narsoji, Age: 54yrs, Occ: S.G.T O/o. Mandal Educational Officer MRC Gambhiraopet, Dist: Karimnagar, R/o. H. No: 4-5-40, Subhash Nagar, Mdl: Gambhiraopet, Dist: Rajanna Sircilla-505304.
...Opponent No. 1 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 206 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Tati Santosh Goud & Others ...Opponents

TO,
4. Kongala Dharmateja, S/o. Bhaskar, Age: 30yrs., Occ: Attender, O/o. Assistant Director,Dist. Surey & Land Records, at Nizamabad, R/o. H. No: 1-9-13/2, Phulong, Nizamabad -503001.
...Opponent No. 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 215 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad Branch. ...Disputant
And
Pattewar Srinivas & Others ...Opponents

TO,
1. Patewar Srinivas, S/o. Raja Mallu, Age: 40yrs, Occ: Business, R/o. H. No: 6-10-125,Hamalwadi, Subhash Nagar, Nizamabad-503002.
3 . Kaleri Kishan, S/o. Balaiah, Age: 47yrs, Occ: Conductor, O/o. T.S.R.T.C, Nizamabad-2 Depot,R/o. H. No: 5-98/1, Vill & Mdl: Kammarpally, Dist: Nizamabad-503308. ...Opponent No. 1 & 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 214 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-III Branch. ...Disputant
And
Mujeeb MD & Others ...Opponents

TO,
3. Mohammed Qudeer, S/o. Jaffar, Age: 38yrs, Occ: Head Constable-241, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 2-24, Vill: Advi Venkatapur, Mdl: Venkatapur, Dist: Mahabubnagar-550900.
4. Jannu Suman Kumar, S/o. Devadas, Age: 38yrs, Occ: Head Constable-1726, O/o. Intelligence Department at Hyderabad, R/o. H.No: 11-6-5/8, Bandline quarters, Near DGP Office, Lakdikapool, Hyderabad-500004.
5. Mootala Srinivas, S/o. Sailu, Age: 41yrs, Occ: Police Constable-1918, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 5-11-563, R.T.C. Colony, Near Hanuman Temple, Nizamabad-503003.
6. Mohammad Meharajuddin, S/o. Mazaroddin, Age: 33yrs, Occ: Police Constable-3784,O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 1-90/1, Vill: Muppanapalle, Mdl: Etur Nagaram ,Dist:Warangal-506165.
...Opponent No. 3 to 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 197 of 2022

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant
And
Megavath Ramesh & Others ...Opponents

TO,
1. Megavath Ramesh, S/o. Roopsing, Age: 37yrs, Occ: School Asst, (English), O/o. Z.P.H.S Vill: Nagdhar,Mdl: Kalher, Dist: Sanga reddy, R/o. H. No: 2-79/4, Vill: Namlimet Dubba(Thanda), Post: Hanmanthraopet,Mdl:Narayanakhed, Dist: Medak-502286.
2. Maloth Govind, S/o. Kheemya Naik, Age: 40yrs., Occ: School Asst, (Phy-Science), O/o.Z.P.H.S Vill: Nagdhar,Mdl: Kalher, Dist: Sanga reddy, R/o. H. No: 5-81/B, Vill: Bibipet, (Thukaram Thanda), Post: Sirgapur,Mdl: Sirgapur, Dist: Sanga reddy-502287.
3. Banoth Gopal, S/o. Punya Nayak, Age: 35yrs, Occ: School Asst, (Maths), O/o. Z.P.H.S Vill: Nagdhar, Mdl: Kalher, Dist: Sangareddy, R/o. H. No: 4-72,Vill: Thurkapally (Thanda), Mdl: Ryakal, Dist: Medak-502287.
4. Soma Nagabhooshanam, S/o. Narayana, Age: 48yrs, Occ: Language Pandit Gr-II, O/o. Z.P.H.S Vill: Nagdhar,Mdl: Kalher, Dist: Sangareddy, R/o. H. No: 2-47, Vill: Ananthasagar, Mdl: Narayanakhed, Dist: Medak-502286.
...Opponent No. 1 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR:NIZAMABAD
ARB No. 204 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Gandham Shankar & Others ...Opponents

TO,
1. Gandham Shankar, S/o. Pedda Sailu, Age: 43yrs, Occ; Driver, O/o: T.S.R.T.C Bodhan Depot,Staff No: 676442,R/o. H. No: 2-20/2, Vill: Naganpally, Mdl: Bodhan, Dist: Nizamabad-503185
3. Bodke Maruthi, S/o. Namdev, Age: 48yrs, Occ: Driver, O/o: T.S.R.T.C Bodhan Depot, StaffNo: 676461, R/o. H.No: 2-10/1, Suleman Nagar, Mdl:Kotagir, Dist: Nizamabad-503188.
...Opponent No. 1 & 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 11-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD